నుమాయిష్ ఎగ్జిబిషన్ ప్రారంభం

అఫ్జల్‌గంజ్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): నుమాయిష్ ద్వారా వచ్చే ఆదాయంతో నిర్వహిస్తున్న విద్యాసంస్థల సంఖ్యను మరింత పెంచాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎగ్జిబిషన్ సొసైటీకి సూచించారు. శుక్రవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన నుమాయిష్‌ను మంత్రి డి.శ్రీధర్‌బాబు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మాజీ ఎంపీ హనుమంతరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రస్తుతం ఇరవై విద్యాసంస్థలు కొనసాగుతుండగా వాటిని 30 వరకు పెంచాలని కోరారు. అందుకు అవసరమయ్యే అనుమతులు, ఇతరాత్ర సహకారాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు.



నటుడు రాహుల్ దేవ్ నుంచి అవార్డును అందుకుంటున్న బిజ్లీ సుధాబాయి

బిజ్లీ సుధాబాయికి 'ఫరెవర్ బిజినెస్ అవార్డు-2024'

హైదరాబాద్ సిటీ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ప్రతిష్ఠాత్మక ఫరెవర్ బిజినెస్ అవార్డు 2024లో ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్ అవార్డు (2024)ను బంజారాహిల్స్ ఎం స్టూడియోకు చెందిన బిజ్లీ సుధాబాయి అందుకున్నారు. రాజస్థాన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆమెకు నటుడు రాహుల్ దేవ్ అవార్డును అందజేశారు. గత కొన్నేళ్లుగా సుప్రసిద్ధ బ్యూటీ సంస్థలతో కలిసి పనిచేసిన ఆమె.. పలు ఫ్యాషన్ షోలలో ర్యాంప్ వెనుక తన నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ ఫరెవర్ బిజినెస్ అవార్డు మారుతున్న అంతర్జాతీయ వ్యాపార మార్కెట్‌లో అసాధారణ వృద్ధి, స్థిరత్వం, సృజనాత్మకతకు పెద్దపీట వేయడానికి ఏర్పాటు చేశారని, ఈ అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని సుధాబాయి వెల్లడించారు.

మహిళ అదృశ్యం

పంజాగుట్ట, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): మొబైల్‌లో సెల్ఫీ వీడియో తీసి మహిళ అదృశ్యమైన ఘటన పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లారెడ్డిగూడలో ఉంటున్న ఏ.ప్రభు భార్య దుర్గా మాధవి (54) ఈ నెల 2 నుంచి కనిపించడం లేదు. ఆమె ఫోన్ సైతం ఇంట్లోనే ఉంది. ఫోన్‌ను పరిశీలించగా తాను సూసైడ్ చేసుకుంటున్నట్లు సెల్ఫీ వీడియో ఉంది. ప్రభు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నరసింహారెడ్డి తదితరులు

క్యాలెండర్ ఆవిష్కరణ

ఖైరతాబాద్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠ్య పుస్తక ముద్రణాలయం ఉద్యోగుల జేఏసీ నూతన సంవత్సర క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్లను శుక్రవారం సైఫాబాద్‌లోని పాఠశాల విద్యాశాఖ కమిషనరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. కమిషనర్, డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డి వీటిని ఆవిష్కరించారు. డైరెక్టర్ ఆఫ్ మోడల్ స్కూల్స్ ఎస్ శ్రీనివాసచారి, జేఏసీ చైర్మన్ ఆర్.ఈశ్వరయ్య, కన్వీనర్ డి.బాల్‌కుమార్, ప్రతినిధులు ఎస్ విశ్వసేన, మల్లిఖార్జున్, నరహరి, నరేష్ పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

పంజాగుట్ట, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): దేశంలో మహిళల విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే ఎంతగానో కృషి చేశారని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ అన్నారు. సావిత్రిబాయి జయంతి సందర్భంగా శుక్రవారం ఖైరతాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే ఆమె మొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని, ఆమె జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మి రంగు, సభ్య కార్యదర్శి బాల మాయాదేవి, డిప్యూటీ డైరెక్టర్ యు.శ్రీనివాస్ రావు, స్పెషల్ ఆఫీసర్ సతీష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

వెంగళరావునగర్‌లో..

సీఐటీయూ జూబ్లీహిల్స్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని కృష్ణకాంత్ పార్క్ వద్ద సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. జోన్ కార్యదర్శి ఆర్.అశోక్, నాయకులు మహమ్మద్ అసిఫ్, శేఖర్, పులి రాజా, రమేష్, మల్లమ్మ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, సభ్యులు



బోరబండలో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకురాలు హబీబా సుల్తానా తదితరులు



నివాళులర్పిస్తున్న అంబేడ్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ బోరబండ డివిజన్ అధ్యక్షులు శివశంకర్‌మాల, కమిటీ నాయకులు



నివాళులర్పించిన యూసుఫ్‌గూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.పరమేశ్వరమ్మ తదితరులు



సైఫాబాద్ పీజీ సైన్స్ కళాశాలలో నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శైలజ, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నవనీత తదితరులు

జలమండలి బోర్డు సమావేశంపై టీజీఓ హర్షం

హైదరాబాద్ సిటీ, జనవరి3 (ఆంధ్రజ్యోతి): జలమండలి పాలకమండలి సమావేశాన్ని నిర్వహించడంపై బోర్డు టీజీవో శాఖ హర్షం వ్యక్తం చేసింది. అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ ఖాదర్, జనరల్ సెక్రటరీ చంద్రజ్యోతి మట్లాడుతూ.. బోర్డు ఆవిర్భావం తర్వాత ఏటా పాలక మండలి సమావేశాలు జరిపి సమస్యలు పరిష్కరించేవారని, అయితే 11 ఏళ్లుగా ఒక్క మీటింగ్ కూడా నిర్వహించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరమే మీటింగ్ నిర్వహించడం సంతోషకరమన్నారు.

మన్మోహన్ సింగ్ మృతిపై విచారణ కమిషన్ వేయాలి

● న్యాయవాది పి.శ్రీనివాస్ రెడ్డి

పంజాగుట్ట, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపై తనకు అనుమానాలున్నాయని, కేంద్ర ప్రభుత్వం ఆయన మృతిపై విచారణ కమిషన్ వేసి నిజాలు వెలికి తీయాలని హైకోర్టు సీనియర్ న్యాయవాది పి.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో టీడీఫ్ అధ్యక్షుడు డీపీ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. ఆయనది సహజ మరణం కాదని, అనుమానాల నివృత్తికి కేంద్రానికి లేఖ రాయాలని సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసినట్లు తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్‌లు రద్దు

● మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ సిటీ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): రహదారి నిబంధనలు ఉల్లంఘిస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. అయినా తీరు మారని పక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను శుక్రవారం ఖైరతాబాద్‌లోని రవాణా శాఖ కార్యాలయంలో ఆయన ప్రారంభించారు. రోడ్డు నిబంధనలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఎలక్ట్రికల్ చార్జింగ్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 7 వేల మందిపై నిబంధనల ఉల్లంఘనకు సంబంధించిన కేసులు నమోదయ్యాయన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు మాసోత్సవాలు జరుగుతాయని, ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలన్నారు. పోలీస్, విద్యా శాఖల సహకారంతో రవాణా శాఖ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ నెల 7న కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ నేతృత్వంలో జాతీయ స్థాయిలో సమావేశం జరుగుతుందన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

పాఠశాలల్లో ట్రాఫిక్ పార్కులు..

రోడ్డు నిబంధనలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కులు ఏర్పాటు చేస్తామని మంత్రి పొన్నం తెలిపారు. యునిసెఫ్ సహకారంతో ఈ సంవత్సరం 500-1000 పాఠశాలల్లో ఈ పార్కులు అందుబాటులోకి తీసుకురానున్నట్టు పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కార్యక్రమంలో రవాణా శాఖ ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ట్రాఫిక్ అదనపు కమిషనర్ విశ్వప్రసాద్, జాయింట్ కమిషనర్లు రమేష్ చిదుర, మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

'ప్రజావాణి'కి 359 అర్జీలు

బేగంపేట, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 359 అర్జీలు వచ్చాయి. పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్‌కు 103, విద్యుత్ శాఖకు 85, రెవెన్యూకు 62, ఇతర శాఖలకు 109 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి ఇన్‌చార్జి చిన్నారెడ్డి, నోడల్ అధికారి దివ్య ప్రజల నుంచి అర్జీలను తీసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు.

కారుణ్య నియామకాలు చేపట్టాలని వినతి

వీఆర్‌ఏల వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరుతూ శుక్రవారం ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వందలాది మంది వినతిపత్రం అందజేశారు. ప్రజావాణి ఇన్‌చార్జి చిన్నారెడ్డి, నోడల్ అధికారి దివ్యలను కలిసి తమ సమస్యలను వివరించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మరకు 3,797 మంది వీఆర్‌ఏల వారసులకు కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఇవ్వాలని వారు చిన్నారెడ్డిని కోరారు. ఈ విషయంపై పలు మార్లు ప్రజావాణిలో వినతిపత్రాలు ఇచ్చినా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి, ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని, చిన్నారెడ్డి, దివ్య వారికి భరోసా ఇచ్చారు. 2008 డీఎస్సీలో ఎంపికైన తమకు పోస్టింగ్ ఇవ్వాలని అభ్యర్థులు కోరారు.



మన గుడి-మన బలం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ముక్తేశ్వరరావు తదితరులు

దేవాలయాలు సంస్కృతికి నిలయాలు

● ఎన్.ముక్తేశ్వరరావు

పంజాగుట్ట, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): దేవాలయాలు కేవలం ప్రార్థనా కేంద్రాలు మాత్రమే కావని, అవి మన సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎన్.ముక్తేశ్వరరావు అన్నారు. విశ్వహిందూ రక్ష పరిషత్ జాతీయ మహిళా అధ్యక్షురాలు యమున పాఠక్ ఆధ్వర్యంలో శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మన గుడి-మన బలం పోస్టర్‌ను ఆవిష్కరించారు. గుడి-మన బలం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని దేవాలయాల వద్ద హిందువుల డేటా కోసం ప్రత్యేక రిజిస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. హిందూ ధర్మంలో పుట్టిన ప్రతీ ఒక్కరూ ఎదో ఒక దేవాలయం వద్ద తమ పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఏపీతో పాటు పొరుగు రాష్ట్రాలల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు.

ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభం

హైదరాబాద్ సిటీ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): తెలుగు వారందరినీ ఒకే వేదికమీదకు తెచ్చింది ప్రపంచ తెలుగు సమాఖ్య. ఆ సంస్థ 12వ ద్వైవార్షికోత్సవ మహాసభలు శుక్రవారం నోవాటెల్‌లో ప్రారంభమయ్యాయి. అమెరికా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, హాంకాంగ్, సింగపూర్, గల్ఫ్ దేశాల తెలుగు సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. మారిషస్, మలేషియా, మయన్మార్ తదితర దేశాల్లో రెండు శతాబ్దాల కిందట వలసవెళ్లిన వారి వారసులు విచ్చేశారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే వామనగుంటలు, అష్టాచెమ్మ, వైకుంఠపాళి తదితర ఆటలు, బొమ్మల కొలువులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. శుక్రవారం మొదలైన ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలకు మారిషస్ నుంచి 23మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఆంగ్లేయుల పాలనలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తదితర ప్రాంతాల నుంచి కొందరు మారిషస్‌కు కూలీలుగా వలస వెళ్లారు. వారి సంతతికి చెందిన నాలుగో తరం ఆ దేశంలో 50వేల మందికిపైగా ఉన్నట్లు మారిషస్ తెలుగు సంఘం ప్రతినిధి సింహాద్రి అచ్చయ్య తెలిపారు. భాద్రపద పాడ్యమి రోజు నుంచి 40రోజుల పాటు దుర్గాపూజ, గోవిందదీక్ష.. శ్రీరామ నవమి, ఉగాది పండుగలు ఘనంగా జరుపుకుంటామని మారిషస్ తెలుగు సంఘం అధ్యక్షుడు హెవిన్ గురయ్య 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేకంగా వివరించారు. ఏపీ, తెలంగాణలోని తమ పూర్వీకుల మూలాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు వారు తెలిపారు.



కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు సంఘాల ప్రతినిధులు

సంస్కార్ ది లైవ్ స్కూల్ వార్షికోత్సవం

ఎర్రగడ్డ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డలోని సంస్కార్ ది లైవ్ స్కూల్ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ఫౌండర్ సీఈవో ఏ మోహన వంశీ మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా అన్ని రంగాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ఏ మధుమతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు



సర్జరీ జరిగిన చిన్నారితో తల్లిదండ్రులు, వైద్యులు

గర్భస్థ శిశువుకు అరుదైన శస్త్రచికిత్స

● రెయిన్‌బో ఆస్పత్రి వైద్యుల ఘనత

హైదరాబాద్ సిటీ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): తల్లిగర్భంలో ఉన్న శిశువుకు అరుదైన సర్జరీ చేశారు. 27 వారాల గర్భస్థ శిశువు గుండెకు రంధ్రం చేసి బ్లాక్‌ను సరిచేసి రెయిన్‌బో ఆస్పత్రి వైద్యులు ప్రాణం పోశారు. సర్జరీ చేయడంతో 36 వారాలకు ఆ శిశువు జన్మించింది. ఈ తరహా శస్త్రచికిత్స ప్రపంచంలోనే మొదటిసారి అని, దీనిని బెలూన్ డిలేటేషన్, లెఫ్ట్ వెంట్రిక్యులర్ డివైజ్ క్లోజర్‌గా వ్యవహరిస్తారని రెయిన్‌బో చిల్డ్రన్ హార్ట్ ఇనిస్టిట్యూట్ చీఫ్ కార్డియాలజిస్టు డాక్టర్ కోనేటి నాగేశ్వరరావు తెలిపారు. ఈ చికిత్స విధానాన్ని శుక్రవారం బంజారాహిల్స్‌లోని ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరించారు. హిందూపూర్‌కు చెందిన గర్భవతి సోనిప్రియకు అయిదో నెలలో టిఫా స్కాన్ నిర్వహించగా గుండెలో మూడు చాంబర్ల బదులు రెండు చాంబర్లు ఉండడం, ఒక చాంబర్ పెద్దగా ఉండడం, ఎడమ బృహద్ధమని రక్తనాళం 90 శాతానికిపైగా పూడుకపోయినట్లు గుర్తించారు. దీంతో రక్తసరఫరా కాకపోవడంతో శిశువు పుట్టకముందే చనిపోయే ప్రమాదం ఉండటంతో ఈ సర్జరీ చేసినట్లు తెలిపారు.

కుట్రలో భాగంగానే పుస్తక ప్రదర్శనలో దాడి

● ఆరోపించిన పలువురు వక్తలు

పంజాగుట్ట, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగరంలో ఇటీవల జరిగిన పుస్తక ప్రదర్శనలో అనువాదకులు, సంపాదకులు, ప్రచురణకర్తల మీద జరిగిన దాడి ఆకస్మికంగా జరిగింది కాదు. తెలంగాణలో మత విద్వేషాలు సృష్టించి అధికారంలోకి రావాలనే పథకం ఉంది. మూక దాడి సంస్కృతి సమాజానికి ప్రమాదం. కుట్రపూరితంగా టార్గెట్‌గా చేసుకుని చేసే దాడులను కలిసి కట్టుగా ఎదుర్కొందామని' పలువురు వక్తలు పిలుపునిచ్చారు. సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం, తెలంగాణ ఫర్ పీఎస్, యూనిటీ ఆధ్వర్యంలో 'పుస్తక రచన, ప్రచురణ, విక్రయాలపై మతోన్మాద శక్తుల దాడిని ఖండిద్దాం' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. హైదరాబాద్ పుస్తక ప్రదర్శనలో జరిగిన ఘటనలు ఆకస్మికంగా జరిగినవి కాదన్నారు. సీనియర్ జర్నలిస్టు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక నిర్మాణాత్మకమైన కృషి జరగాలని, కవులు, రచయితలు, సంపాదకులు, సామాజిక కార్యకర్తలపై దాడి ఇది మొదటిది కాదు చివరిది కాదు అని, ఇప్పటి వరకు మూడు సంఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. ఫాసిజం పునాదులు మనిషి భయంతో ఉంటాయని అన్నారు. అల్లం నారాయణ మాట్లాడుతూ. వారికి ఒక్క దేవుడు లేడని, చాలా మంది దేవుళ్ళు ఉన్నారని, అయ్యప్ప కూడా వారి దేవుడు అయ్యాడని అన్నారు. నందిని సిధారెడ్డి మాట్లాడుతూ అస్తిత్వాల మధ్య చీలిక ఉండడంతో మనం బలహీనంగా కనబడుతున్నామని అన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ జర్నలిస్టు కె.శ్రీనివాస్

నేషనల్ సిల్క్ ఎక్స్‌పో ప్రారంభం

బంజారాహిల్స్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో జగ్గీశ్వర్ హస్తకళా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేషనల్ సిల్క్ ఎక్స్‌పో-2025 మహిళలను అమితంగా ఆకట్టుకుంటోంది. ఈ వస్త్ర ప్రదర్శనలో దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన చేనేత ఉత్పత్తులైన సిల్క్, కాటన్, డిజైనరీ చీరలతో పాటు పలు ఫ్యాన్సీ వస్తువులు అందుబాటులో ఉంటాయి. దేశవ్యాప్తంగా 150 విభిన్న పట్టు, కాటన్ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. జనవరి 2 నుంచి 7 వరకు ఆ ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు జయేష్ తెలిపారు.



ప్రదర్శనలో దుస్తులను పరిశీలిస్తున్న మహిళలు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ జి.గోపి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 11 వరకు ఐఓఏ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో.. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విఠల్‌రావు నగర్, గఫార్ నగర్, అపోలో ఆసుపత్రి, ఎంసీఆర్ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు అమర్ సొసైటీ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో.. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 వరకు ఎన్.సి.సి ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు శిల్పా వ్యాలీ, మాదాపూర్, జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 5 ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ పేర్కొన్నారు.

గ్రీన్‌ల్యాండ్స్ ఏడీఈ పరిధిలో..

ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రకాశ్ నగర్ ఎక్స్‌టెన్షన్, ఎన్సీటీ నగర్, కార్మిక నగర్ ఫీడర్ల పరిధిలోని ప్రకాశ్‌నగర్ ఎక్స్‌టెన్షన్ ప్రాంతం, రిజిస్ట్రేషన్ ఆఫీస్ లైన్, ఎన్సీటీ నగర్, వికార్ నగర్, ప్రకాశ్ నగర్, కార్మిక నగర్, బ్రహ్మశంకర్ నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.

6న బీజేపీ కార్యాలయాల ముట్టడి

● మాల సంఘాల జేఏసీ పిలుపు

పంజాగుట్ట, జనవరి3 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని మాల సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. ఆయన వ్యాఖ్యలకు నిరసనగా ఈ నెల 6న రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ కార్యాలయాలను ముట్టడిస్తామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ నాయకులు జి.చెన్నయ్య, రాజు వస్తాద్, మందాల భాస్కర్, చెరుకు రాంచందర్, తదితరులు మాట్లాడారు. అమిత్ షాను పార్లమెంట్ నుంచి బహిష్కరించాలని, మంత్రివర్గం నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. అంబేడ్కర్‌ను అవమాన పర్చడమంటే ఆయన వారసులను సైతం అవమానించినట్లు భావిస్తామన్నారు. అంబేడ్కర్ రాజ్యాంగంతోనే తాను ఈ స్థాయి వచ్చానని ప్రధాని మోదీ అంటుంటే, అమిత్ షా మాత్రం ఆయన్ను కించపరిచే విధంగా మాట్లాడడం తమ మనోభావాలను దెబ్బతీసిందన్నారు. బీజేపీ కార్యాలయాల ముట్టడి కార్యక్రమానికి మాల, అంబేడ్కర్, దళిత సంఘాల నేతలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. జేఏసీ నాయకులు బూర్గుల వెంకటేశ్వర్లు, జంగా శ్రీనివాస్, సుధీర్, అంజలీకుమారి, యాదగిరి, జి.శంకర్, గోపోజు రమేష్ పాల్గొన్నారు.

బాబోయ్.. వణికిస్తున్నయ్

● రోడ్లపై గుంపులు గుంపులుగా వీధి కుక్కల స్వైరవిహారం
● భయంలో బిక్కుబిక్కుమంటున్న మహిళలు, పిల్లలు
● వీటి అరుపులకు తెల్లార్లూ జాగరణే


వారాసిగూడ ప్రధానరహదారిపై గుంపులుగా తిరుగుతున్న కుక్కలు

బౌద్ధనగర్, జనవరి3 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్‌మండి బౌద్ధనగర్, డివిజన్‌లోని పలు వీధుల్లో వీధి కుక్కలు రోడ్లపై స్వైరవిహారం చేస్తున్నాయి. గుంపులు గుంపులుగా తిరుగుతూ మహిళలు, విద్యార్థులు, పిల్లలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ద్విచక్ర వాహనాదారులను వెంబడించటంతో వారు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటీవల గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పలుప్రాంతాల్లో పిల్లలు, పెద్దలపై వీధికుక్కలు దాడిచేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో పిల్లలు ప్రాణాలను విడిచిన ఘటనలున్నాయి. బౌద్ధనగర్ డివిజన్‌లోని వారాసిగూడ చౌరస్తా, పోచమ్మ ఆలయం వీధి, మహ్మద్‌గూడ, బౌద్ధనగర్, లలితనగర్‌కాలనీ, బ్యాంక్‌కాలనీ, జామైఉస్మానియా, పార్శీగుట్ట, సీతాఫల్‌మండిలో చిలకలగూడ, నామాలగుండు, టీఆర్‌టీ కాలనీ, బీదలబస్తీ, ఇందిరానగర్‌కాలనీ, తదితర ప్రాంతాల్లో ఈ కుక్కలు ఎక్కువగా సంచరిస్తున్నాయి. వారాసిగూడ పోలీస్‌స్టేషన్ రోడ్డు మార్గంలో సుమారు ఇరవై పైనే వీధి కుక్కలున్నాయని, ఈ వీధిలో రోడ్డుమీదకు రావాలంటే భయమేస్తుందని, రాత్రిళ్లు అరుస్తూ కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇటీవల కాలంలో వీధికుక్కల సంఖ్య ఎక్కువగా పెరగటంతో వివిధపనులు, విధులు ముగించుకుని రాత్రిళ్లు ఇంటికి వచ్చే వారిని కరుస్తున్నాయి. ద్విచక్ర వాహనాల వెంబడి పడటంతో వారు ప్రమాదాలకు గురవుతున్నారు. జీహెచ్‌ఎంసీ సిబ్బంది ఆయా ప్రాంతాల్లో కుక్కలను పట్టుకుని ఇంజెక్షన్లు ఇచ్చి మళ్లీ వాటిని అక్కడే వదిలేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వీధి కుక్కలను పట్టుకోవటానికి వచ్చే జీహెచ్‌ఎంసీ వాహనాలపై కూడా దాడులు చేస్తున్నాయి.


బౌద్ధనగర్‌లో వారాసిగూడ పోలీస్‌స్టేషన్ మార్గంలో కుక్కలు విపరీతంగా ఉన్నాయి. రాత్రిళ్లు ఈ మార్గంలో వెళ్లలేని పరిస్థితి. అర్ధరాత్రులు ద్విచక్ర వాహనదారులపై దాడులు చేస్తున్నాయి. అర్ధరాత్రులు మొరుగుతూ యుద్ధాన్ని సృష్టిస్తున్నాయి. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- ఆలపాటి రాంబాబు, బౌద్ధనగర్

జీహెచ్‌ఎంసీ సిబ్బంది పట్టుకుని వదిలేస్తున్నారు..


వారాసిగూడ పోచమ్మ ప్రధానరహదారిపై, జామై ఉస్మానియా వద్ద కుక్కల గుంపు విద్యార్థులు, మహిళల వెంబడి పడుతున్నాయి. రాత్రిళ్లు మొరుగుతుండడంతో నిద్రలేకుండా పోతుంది. జీహెచ్‌ఎంసీ సిబ్బంది కుక్కలను పట్టుకుని వెళ్లినా.. యధాతథంగా వాటిని తిరిగి వదిలి వేస్తున్నారు.. దీంతో సమస్య మొదటికే వస్తుంది.

- బచ్చు విజయ్, జామై ఉస్మానియా


దివ్యాంగులకు వాహనాలను అందజేస్తున్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పక్కన వాసవీక్లబ్ ప్రతినిధులు

వాసవీ క్లబ్ సేవలు నిరుపమానం: గుత్తా

హైదరాబాద్ సిటీ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు ఎంతో మేలు చేస్తోందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అభినందించారు. సికింద్రాబాద్‌లోని కార్ఖాన వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగులకు ఉచిత వాహనాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అపై దివ్యాంగులకు వాహనాలను అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, కార్పొరేషన్ మాజీ చైర్మన్ దామోదర్ గుప్తా, ఎరుకుళ్ల రామక్రిష్ణా, సిద్ద వెంకట సూర్య ప్రసాద్, గార్లపాటి శ్రీనివాసులు, బొడ సూర్య ప్రకాష్, సుజాత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపు సికింద్రాబాద్‌లో 'ఆంధ్రజ్యోతి' ముత్యాల ముగ్గులు పోటీ

సికింద్రాబాద్, జనవరి3(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని 'ఏబీఎన్- ఆంధ్రజ్యోతి' నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాలముగ్గుల పోటీలు గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్టవారి ఫర్‌ఫెక్ట్ ఫ్యాషన్ పార్టనర్ డిగిసెల్ వారి సెల్సియా(ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) భాగస్వామ్యంతో ఈనెల 5వ తేదీ ఆదివారం సికింద్రాబాద్ మారేడుపల్లి షెన్వాయ్ మున్సిపల్ గ్రౌండ్స్‌లో జరుగుతాయి. ఉదయం 9గంటలకు ముగ్గుల పోటీలు ప్రారంభం అవుతాయి. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.6వేలు, రెండో బహుమతి రూ.4వేలు, మూడో బహుమతి రూ.3వేలు అందజేస్తారు. పోటీల్లో పాల్గొనేవారు ఈ నెంబర్లలో 99854 11024, 9014532199, 9000044454 సంప్రదించగలరు.


రాష్ట్ర మహిళా ఉద్యమకారుల వేదిక కమిటీ సభ్యులతో అభివాదం చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి తదితరులు

తెలంగాణ రాష్ట్ర మహిళా ఉద్యమకారుల వేదిక అధ్యక్షురాలిగా మాధవి

తార్నాక, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర మహిళా ఉద్యమకారుల వేదిక అధ్యక్షురాలుగా కోతి మాధవి ఎన్నికయ్యింది. శుక్రవారం తార్నాకలో తెలంగాణ రాష్ట్ర మహిళా ఉద్యమకారుల వేదిక సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి తెలిపారు. అధ్యక్షురాలుగా కోతి మాధవి ఎన్నిక కాగా, ఉపాధ్యక్షురాలుగా బాకారం లావణ్య, విశ్వబ్రహ్మ అరుణ, ఎం.అంజలి, ప్రధానకార్యదర్శిగా కందుల ధనలక్ష్మి, సహాయ కార్యదర్శులుగా దేప సరిత, బగిరాల సుజి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పత్తిపాటి లక్ష్మీకాంతమ్మ, కోశాధికారిగా దారా వెంకటలక్ష్మి, అధికార ప్రతినిధిగా ఉల్లంగి పద్మ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్, డోలక్ యాదగిరి, బత్తుల సోమన్న, సింగరయ్య, రాజు, కమిటీ సభ్యులు పాలడుగు కమల, తండు దేవిక, దోమ చంద్రకళ, తుమ్మరాణి, గూడూరు ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

కొత్త పైపులైన్‌తో తీరనున్న నీటి సమస్య


పైపులైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

రెజిమెంటల్‌బజార్, జనవరి 3(ఆంధ్రజ్యోతి): నూతన పైపులైన్ నిర్మాణంతో కలుషిత నీటి సమస్య తీరుతుందని కార్పొరేటర్ కొంతం దీపిక అన్నారు. శుక్రవారం మోండా డివిజన్ రెజిమెంటల్ బజార్ లో తాగునీటి పైపులైన్ నిర్మాణ పనులను కార్పొరేటర్ కొంతం దీపిక, డీజీఎం విద్యాసాగర్‌తో కలిసి పరిశీలించారు.

మహిళలు ఆర్థికంగా రాణించాలి: తలసాని

మారేడుపల్లి, జనవరి3(ఆంధ్రజ్యోతి) : మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మారేడుపల్లిలోని తన కార్యాలయం వద్ద రాంగోపాల్‌పేట్ మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్ దంపతుల అధ్వర్యంలో 2 జ్యూట్ బ్యాగుల కుట్టమిషన్‌లను ఎమ్మెల్యే విక్టోరియా రాణిగంజ్ మహిళలకు అందజేశారు.

పలువురి శుభాకాంక్షలు...

మారేడుపల్లి, జనవరి3(ఆంధ్రజ్యోతి) : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సనత్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను శాలువాతో బీఆర్ఎస్ రాంగోపాల్‌పేట్ డివిజన్ ప్రదాన కార్యదర్శి వంజరపు ఆంజనేయులు, ఉజ్జయినీ మహాకాళి దేవస్థాన మాజీ ధర్మకర్తలు కొశికె కిశోర్ కుమార్, రామకృష్ణ, గిర్మాపురం విజయ్‌కుమార్ సత్కరించారు.

దాడి ఆకస్మికంగా జరిగింది కాదు: వక్తలు


సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ జర్నలిస్టు కె.శ్రీనివాస్

పంజాగుట్ట, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): 'హైదరాబాద్ నగరంలో ఇటీవల జరిగిన పుస్తక ప్రదర్శనలో అనువాదకులు, సంపాదకులు, ప్రచురణకర్తల మీద జరిగిన దాడి ఆకస్మికంగా జరిగింది కాదు. తెలంగాణలో మత విద్వేషాలు సృష్టించి అధికారంలోకి రావాలనే పథకం ఉంది. మూక దాడి సంస్కృతి సమాజానికి ప్రమాదం. కుట్రపూరితంగా టార్గెట్‌గా చేసుకుని చేసే దాడులను కలిసి కట్టుగా ఎదుర్కొందామని' పలువురు వక్తలు పిలుపునిచ్చారు. సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం, తెలంగాణ ఫర్ పీఎస్, యూనిటీ ఆధ్వర్యంలో 'పుస్తక రచన, ప్రచురణ, విక్రయాలపై మతోన్మాద శక్తుల దాడిని ఖండిద్దాం' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ పుస్తక ప్రదర్శనలో జరిగిన సంఘటనలు ఆకస్మికంగా జరిగిన సంఘటన కాదని అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన రక్షణలను మార్చడానికి ప్రయతించే శక్తులే భావ ప్రకటన స్వేచ్ఛ మీద దాడికి పూనుకుంటున్నాయని అన్నారు. సీనియర్ జర్నలిస్టు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక నిర్మాణాత్మకమైన కృషి జరగాలని, కవులు, రచయితలు, సంపాదకులు, సామాజిక కార్యకర్తలపై దాడి ఇది మొదటిది కాదు చివరిది కాదు అని, ఇప్పటి వరకు మూడు సంఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ఫాసిజం పునాదులు మనిషి భయంతో ఉంటాయని అన్నారు. అల్లం నారాయణ మాట్లాడుతూ వారికి ఒక్క దేవుడు లేడని, చాలా మంది దేవుళ్ళు ఉన్నారని, అయ్యప్ప కూడా వారి దేవుడు అయ్యాడని అన్నారు. నందిని సిధారెడ్డి మాట్లాడుతూ అస్తిత్వాల మధ్య చీలిక ఉండడంతో మనం బలహీనంగా కనబడుతున్నామన్నారు. రమా మేల్కొటే, వివిధ సంఘాల నాయకులు సజయ, వి.సంధ్య, సారా మాథ్యూ, కల్పనా కన్నాభిరామన్, తిరుణగరి దేవకి దేవి, అరుణ మాట్లాడారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు, కవులు, రచయితలు వి.ఎస్ బోస్, చూపు కాత్యాయని, సత్యవతి, కృష్ణ కుమారి, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, స్టాలిన్, కేవీఎల్, విబి జ్యోతి, జితిన్ కుమార్, శివలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నుమాయిష్ ఆదాయంతో విద్యాసంస్థల సంఖ్యను పెంచాలి: మంత్రి పొన్నం

అఫ్జల్‌గంజ్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): నుమాయిష్ ద్వారా వచ్చే ఆదాయంతో నిర్వహిస్తున్న విద్యాసంస్థల సంఖ్యను మరింత పెంచాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎగ్జిబిషన్ సొసైటీకి సూచించారు. శుక్రవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన నుమాయిష్‌ను మంత్రి డి. శ్రీధర్‌బాబు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మాజీ ఎంపీ హనుమంతరావు (వీహెచ్)తో కలిసి బెలున్లు ఎగురవేసి ప్రారంభించారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రస్తుతం ఇరవై విద్యాసంస్థలు కొనసాగుతుండగా వాటిని 30వరకు పెంచాలని కోరారు. అందుకు అవసరమయ్యే అనుమతులు, ఇతరాత్ర సహకారాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఎగ్జిబిషన్ స్థలం లీజు విషయమై ముఖ్యమంత్రితో మాట్లాడతానన్నారు. ఐటీ మంత్రి డి.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కమలా నెహ్రూ పాలిటెక్నిక్ కళాశాలను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంజనీరింగ్ కాలేజీగా మార్చి అడ్మిషన్లు చేపడుతామన్నారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు, తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు కె.నిరంజన్, కార్యదర్శి బి.సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభం


తెలుగుమహాసభలకు హాజరైన ప్రతినిధులు

హైదరాబాద్ సిటీ, జనవరి3(ఆంధ్రజ్యోతి): దేశ దేశాలలోని తెలుగు వారందరినీ ఒకే వేదికమీదకు తెచ్చింది ప్రపంచ తెలుగు సమాఖ్య. ఆ సంస్థ 12వ ద్వైవార్షికోత్సవ మహాసభలు శుక్రవారం నోవాటెల్‌లో ప్రారంభమయ్యాయి. అమెరికా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, హాంకాంగ్, సింగపూర్, గల్ఫ్ దేశాల తెలుగు సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. మారిషస్, మలేషియా, మయన్మార్ తదితర దేశాల్లో రెండు శతాబ్దాల కిందట వలసవెళ్లిన వారి వారసులు విచ్చేశారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే వామనగుంటలు, అష్టాచెమ్మ, వైకుంఠపాళి తదితర ఆటలు, బొమ్మల కొలువులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. శుక్రవారం మొదలైన ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలకు మారిషస్ నుంచి 23మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఆంగ్లేయుల పాలనలో సుమారు 1830లలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తదితర ప్రాంతాల నుంచి కొందరు మారిషస్‌కు కూలీలుగా వలస వెళ్లారు. వారందరి సంతతికి చెందిన నాలుగోతరం ఆ దేశంలో 50వేల మందికిపైగా ఉన్నట్లు మారిషస్ తెలుగు సంఘం ప్రతినిధి సింహాద్రి అచ్చయ్య తెలిపారు. భాద్రపద పాడ్యమి రోజు నుంచి 40 రోజుల పాటు దుర్గాపూజ, గోవిందదీక్ష మాపూజాది కార్యక్రమాల్లో భాగం. శ్రీరామనవమి, ఉగాది పండుగలు ఘనంగా జరుపుకుంటాం" అని మారిషస్ తెలుగు సంఘం అధ్యక్షుడు హెవిన్ గురయ్య 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేకంగా వివరించారు. 'మాకు కులాలంటే ఏమిటో తెలియదు. తెలిసిందల్లా తెలుగువారిమని మాత్రమే. తెలుగువారిగా మేమంతా కలిసున్నాం" అని మారిషస్‌లో తెలుగు బోధిస్తోన్న రాజవంతీ పేర్కొన్నారు. నా పేరు వేమూరి రాజేష్. దుబాయ్ నుంచి వచ్చానన్నారు. అమెరికాకు ఏమాత్రం తీసిపోని విధంగా తెలుగునాట ప్రమాణాలతో నేత్రవైద్యాలయాన్ని నెలకొల్పడం గర్వంగా ఉందని ఎల్వీప్రసాద్ కంటి ఆస్పత్రుల వ్యవస్థాపకుడు గుళ్లపల్లి నాగేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో భారత్ బయోటెక్ చైర్మన్ కృష్ణ ఎల్లా, రెడ్డీస్ ల్యాబ్ ఎండీ జీవీ ప్రసాద్, గ్రాన్యూల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమా చిగురుపాటి, స్కైరూట్ ఎయిరోస్పేస్ వ్యవస్థాపకుడు పవన్‌కుమార్, ఐస్ప్రౌట్ వ్యవస్థాపకురాలు పాటిబండ్ల పాల్గొన్నారు. సమావేశానికి యార్లగడ్డ హరిశ్చంద్రప్రసాద్ సమన్వయ కర్తగా వ్యవహరించారు.

వారాసిగూడలో రేషన్ బియ్యం పట్టివేత

బౌద్ధనగర్, జనవరి3(ఆంధ్రజ్యోతి): వారాసిగూడలో రేషన్ బియ్యాన్ని(పీడీఎస్) సెంట్రల్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. గురువారం రాత్రి న్యూ అశోక్‌నగర్ పుల్లయ్యబావిలో ఓ ఇంటిలో ఉంచిన 19క్వింటాల రేషన్ బియ్యాన్ని పట్టుకుని వారాసిగూడ పోలీసులకు అప్పగించారు. అక్రమంగా తరలిస్తున్న ముగ్గురిపై కేసులు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. సర్కిల్-9 పౌరసరఫరా కార్యాలయ ఇన్‌స్పెక్టర్ ఉత్తేజ్ వారాసిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఉన్న రేషన్‌బియ్యాన్ని స్వాధీనం చేసుకుని ముషీరాబాద్‌లో గోడౌన్‌కు తరలించారు.

పక్షవాతంతో బాధపడుతున్న వృద్ధుడు అదృశ్యం

బౌద్ధనగర్, జనవరి3(ఆంధ్రజ్యోతి): పక్షవాతంతో బాధపడుతున్న ఓ వృద్ధుడు అదృశ్యమైన సంఘటన వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్సై సుధాకర్ వివరాల ప్రకారం ముషీరాబాద్ బాపూజీనగర్‌కు చెందిన గుంటి మల్లేశం(70) పక్షవాతంతో బాధపడుతున్నాడు. ఈనెల రెండోతేదీన ఉదయం మొదటి అంతస్తు నుండి కిందికిదిగి చబుత్రాలో కూర్చున్నాడు. 11 గంటల సమయంలో కోడలు కిందికి దిగిచూడగా మామ మల్లేశం కనిపించలేదు. పలు చోట్ల గాలించినా ఫలితం లేకపోవటంతో గురువారం రాత్రి కోడలు వారాసిగూడ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పదేళ్లుగా పక్షవాతంతో బాధపడుతున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

మారేడుపల్లి, జనవరి3(ఆంధ్రజ్యోతి): ఓ గుర్తు తెలియని 60 ఏళ్ల వయసు గల వ్యక్తి మృతి చెందిన సంఘటన మారేడుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. శుక్రవారం జూబ్లీ బస్‌స్టేషన్ చౌరస్తాలో గల వీజేఆర్ విగ్రహం సమీపంలో గుర్తు తెలియని 60 ఏళ్ల ముస్లిం వ్యక్తి మృతిచెంది ఉన్నాడు. మారేడ్‌పల్లి పెట్రోలింగ్ పోలీసు సిబ్బంది గుర్తించి మృతదేహాన్ని గాంధీ అసుపత్రికి తరలించినట్లు ఎస్సై లక్ష్మీనారాయణ తెలిపారు.

మన్నె క్రిశాంక్‌కు ఓయూ డాక్టరేట్



సికింద్రాబాద్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్‌కు ఉస్మానియా డాక్టరేట్ ప్రదానం చేసింది. 'మీడియాలో దళితుల ప్రాతినిధ్యం, ప్రదర్శన'పై సీనియర్ ప్రొఫెసర్ కర్నం నరేందర్ పర్యవేక్షణలో ఆయన థీసిస్ సమర్పించారు. కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం విభాగంలో ఆయన పీహెచ్‌డీ పొందారు. ఆయన డిస్టింక్షన్‌లో పీజీ ఉత్తీర్ణులయ్యారు. బీఆర్ఎస్ అధికార ప్రతినిధిగా ప్రాంతీయ, జాతీయ చానళ్లలో జరిగే చర్చల్లో ఆయన పాల్గొంటూ వివిధ అంశాలపై పార్టీ వాణి వినిపిస్తుంటారు.

వెటరన్స్ సేవలు భేష్ : శ్రీ గణేష్


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

తిరుమలగిరి జనవరి3(ఆంధ్రజ్యోతి): వెటరన్స్ దేశానికి ఎంతో సేవ చేసి పదవీ విరమణ పొందారని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. బొల్లారంలోని కలాసిగుడలో వెటరన్ ఎయిర్ వారియర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు నూతనంగా నిర్మించుకున్న మీటింగ్ హాల్ ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వెటరన్స్ అనుభవం సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం కలాసిగూడ లోని హరిఓం కాలనీలో పర్యటించి స్థానికులతో మాట్లాడారు. అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని ఎమ్మెల్యేకు కాలనీ వాసులు వివరించారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. .

రామకృష్ణకు అభినందనలు

మారేడుపల్లి, జనవరి3(ఆంధ్రజ్యోతి): వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన ఎరుకు రామకృష్ణ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుక్రవారం కార్ఖానా సిరిపురి కాలనీలో కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆయనను అభినందించారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ గణేష్ గుప్తా, లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో పాటు మేనేజింగ్ కమిటీ ఉపాధ్యక్షులు సిద్ధ సూర్య ప్రకాష్, కార్యదర్శి అడ్మినిస్ట్రేషన్ గార్లపాటి శ్రీనివాసులు, సెక్రటరీ సర్వీసెస్ బి.సాయి ప్రకాష్, కోశాధికారి సుజాత రమేష్ బాబు బాధ్యతలు చేపట్టారు.

అయ్యప్ప పడిపూజ

బోయిన్‌పల్లి, జనవరి3(ఆంధ్రజ్యోతి): బోయిన్‌పల్లి మార్కెట్ యార్డులోని గణపతి దేవాలయంలో అయ్యప్పస్వామి పడిపూజను నిర్వహించారు. ఆలయ ఆవరణలో వినాయక, లక్ష్మీదేవి, అయ్యప్పస్వామి చిత్రపటాలను అలంకరించారు.

హ్యాపీ న్యూ ఇయర్



ఖైరతాబాద్ జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న జోనల్ కమిషనర్ రవికిరణ్, అధికారులు

- (హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి)

సావిత్రీబాయి పూలే ఆశయాలను సాధించాలి

●బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వసంత్ కుమార్ ●ఘనంగా నివాళులర్పించిన పలువురు ఉపాధ్యాయులు, నేతలు


మహిళా ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ప్రధానోపాధ్యాయులు

అడ్డగుట్ట, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : సావిత్రీబాయి పూలే ఆశయ సాధనాలకోసం పనిచేయాల్సిన అవసరం ఎంతయినా ఉందని సికింద్రాబాద్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.వసంత్ కుమార్ అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ సివిల్ కోర్టులోని మహిళా హాలులో నిర్వహించిన సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలవేసి నివాళర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, న్యాయవాదులు డ్రాపౌట్ పిల్లల్ని బడికి పంపించే విధంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

రాంగోపాల్‌పేట్‌లో...

రాంగోపాల్‌పేట్, జనవరి 3(ఆంధ్రజ్యోతి): సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలను కలాసీగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.


మహిళా ఉపాధ్యాయులను సత్కరిస్తున్న జంపన్న ప్రతాప్

బోయిన్‌పల్లిలో...

బోయిన్‌పల్లి, జనవరి3(ఆంధ్రజ్యోతి):దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శుక్రవారం బోయిన్‌పల్లి బాపూజీనగర్ ప్రభుత్వ ప్రాథమిక బాలికల పాఠశాలలో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా పాల్గొన్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్, విఆర్ ఆస్పత్రి డైరెక్టర్ నంద కిషోర్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపి 2025 డైరీలను అందజేశారు.


సత్కారం పొందిన మహిళ టీచర్లతో మదన్ మోహన్‌రెడ్డి


సికింద్రాబాద్ కోర్టులో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన న్యాయవాదులు

చిలకలగూడలో...

చిలకలగూడ, జనవరి3(ఆంధ్రజ్యోతి): మెట్టుగూడ డివిజన్ దూద్‌బావి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సావిత్రి బాయి పూలే జయంతి పురస్కరించుకుని మహిళా టీచర్స్ డే ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా విద్యాశాఖ, ఉప పర్యవేక్షణాధికారి మదన్ మోహన్‌రెడ్డి తొలుత పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

తార్నాకలో...



తార్నాక, జనవరి3(ఆంధ్ర జ్యోతి): జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్ రెడ్డి శుక్రవారం తార్నాకలోని క్యాంపు కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు.